

ఇల్లంతకుంట: మండల కేంద్రం నుంచి సీఎం సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు



తిమ్మాపూర్: సభకు తరలివస్తున్న ప్రజలు

# దారులన్నీ సీఎం సభ వైపే

- మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజానీకం
- కిక్కిరిసిన శ్రీచైతన్య కళాశాల మైదానం

తిమ్మాపూర్/ మానకొండూర్/ మానకొండూర్ రూరల్/గన్నేరువరం, నవంబర్ 20: మానకొండూర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు, అభిమానులు భారీగా తరలిరాగా, శ్రీచైతన్య కళాశాల మైదానంలోని సభా ప్రాంగణం జనసంద్రమైంది. రాజీవ్ రహదారి వెంట ఎటు చూసినా బీఆర్ఎస్ జెండాలతో గులాబీ మయమైంది. సోమవారం ఉదయం పది గంటల నుంచే సభకు ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. పోలీసులు పకడ్బందీగా తనిఖీ చేసి సభా ప్రాంగణంలోనికి అనుమతించారు. సీఎం కేసీఆర్ మాట్లాడుతున్నంత సేపు యువకులు, కార్యకర్తలు శ్రద్ధగా విన్నారు. సీఎం కేసీఆర్ కోసం ఆత్రుతగా ఎదురు చూశారు. పోలీసులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు కాకుండా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఏర్పాట్లు చేశారు.

### అలరించిన ఆటాపాటా

పది గంటల నుంచే ప్రారంభమైన సభలో కళాకారుల ఆటాపాటలతో ఊర్రూతలూగించారు. ఏపూరి సోమన్న, గంగ, దరువు ఎల్లన్న తదితర కళాకారులు, బీఆర్ఎస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలో పాటల రూపంలో వివరించారు. వివిధ పాటలకు యువకులు స్టెప్పులేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సైతం పాటలు పాడి అలరించారు. కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ మధుసుదనాచారి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నాయకులు సిద్ధం వేణు, తుమ్మనపల్లి శ్రీనివాస్‌రావు, గడ్డం నాగరాజు, దరువు ఎల్లన్న, ఉల్లెంగుల ఏకానందం, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, రావుల రమేశ్, ఆరు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మండలాధ్యక్షుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వేదికపై సీఎం కేసీఆర్‌కు తిలకం దిద్దుతున్న తిమ్మాపూర్ ఎంపీపీ వనిత



గన్నేరువరం: పారువెల్ల నుంచి ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న మహిళలు

### సీఎం కేసీఆర్ సభకు తరలిన ప్రజలు

శంకరపట్నం/ ఇల్లంతకుంట/ గన్నేరువరం/ మానకొండూర్ రూరల్, నవంబర్ 20: సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. శంకరపట్నం మండలం నుంచి ఎంపీపీ ఉమ్మెంతల సరోజన, జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంట మహిపాల్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బస్సులు, కార్లు, ఆటోలు, ట్రాక్టర్లు, మోటారు సైకిళ్లలో తరలి వెళ్లారు. ఇల్లంతకుంట మండలం నుంచి ప్రజలతో కలిసి తరలివెళ్లిన వారిలో ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సర్పంచ్ కూనబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యతో పాటు అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, డైరెక్టర్లు, నాయకులు ఉన్నారు. మానకొండూర్ మండలంలోని కొండపల్కల, ముంజంపల్లి, గట్టుదుద్దెనపల్లి, గంగిపల్లి, దేవంపల్లి, చెంజర్ల, అన్నారం, వెల్ది, ఊటూర్ తదితర గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు సీఎం కేసీఆర్ సభకు భారీగా తరలి వెళ్లాయి. ఇందులో సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### సీఎం సభ సైడ్‌లైట్స్

- సీఎం కేసీఆర్ రాక కోసం ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురు చూశారు.
- మధ్యాహ్నం 1.05గంటలకు సభ పైన హెలికాప్టర్ చక్కర్లు కొట్టింది.
- 1.08గంటలకు హెలిప్యాడ్‌కు సీఎం కేసీఆర్ చేరుకున్నారు.
- సీఎం కేసీఆర్‌కు జిల్లా నాయకులు ఘన స్వాగతం పలికారు.
- తిమ్మాపూర్ ఎంపీపీ కేతిరెడ్డి వనితాదేవేందర్‌రెడ్డి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమను సీఎంకు బహూకరించారు.
- 1.12గంటలకు హెలిప్యాడ్ నుంచి బస్‌లో స్టేజీ వద్దకు చేరుకున్నారు.
- 1.15గంటలకు స్టేజీ పైకి వచ్చారు.
- స్టేజీపై తిమ్మాపూర్ ఎంపీపీ వనిత, జడ్పీటీసీ శైలజ సీఎం కేసీఆర్‌కు వీర తిలకం దిద్దారు.
- ఎంపీపీ వనిత శ్రీ వేంకటేశ్వర స్వామివారి కండువాతో సీఎంను సత్కరించారు.
- 1.24గంటలకు ఎమ్మెల్యే రసమయి, వినోద్‌కుమార్ మాట్లాడిన తర్వాత సీఎం కేసీఆర్ స్పీచ్ ప్రారంభించారు.
- సీఎం మాట్లాడుతున్నంత సేపు కరతాళ ధ్వనులతో ఆనందోత్సాహాలతో కార్యకర్తలు ఉన్నారు.
- నియోజకవర్గానికి వరాలు కురిపించడంతో కార్యకర్తలు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు.
- సభలో కుర్చీలు సరిపోకపోయినా నిల్చొని ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు.
- 2.02 గంటలకు సీఎం ప్రసంగం ముగించారు.
- 2.05 గంటలకు బస్‌లో పక్కనే ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.
- 2.10 గంటలకు హెలికాప్టర్ గాలిలోకి ఎగిరింది.



కొండపల్కల నుంచి సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు బయలు దేరుతున్న నాయకులు



శంకరపట్నం: అర్కండ్లలో ఎల్ఎండీ సీఎం కేసీఆర్ సభకు తరలివెళ్తున్న మహిళలు



శంకరపట్నం: మక్త నుంచి సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, తదితరులు



తిమ్మాపూర్: సభలో కేరింతలు కొడుతున్న యువకులు

## బాలల హక్కులపై అవగాహన

తిమ్మాపూర్ రూరల్, నవంబర్20: మండలంలోని రామకృష్ణకాలనీ ప్రభుత్వ పాఠశాల, మండల కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ బాలల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, తదితర అంశాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

శంకరపట్నం, నవంబర్ 20: ఎన్నికల నియమావళిని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తప్పవని హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం శంకరపట్నం మండలంలోని మొలంగూర్, ఆముదాలపల్లి, తాడికల్ గ్రామాలను క్యూఆర్‌టీ టీంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఎన్నికల్లో ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. మోడల్ కోడ్‌ను ఎవరైనా ఉల్లంఘించినా, అల్లర్లు సృష్టించినా చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు. కోడ్ ఉల్లంఘనలపై ప్రజలు 'సీ-విజిల్ యాప్, డయల్ 100, టోల్ ఫ్రీ నంబర్ 1950 ద్వారా సమాచారం ఇవ్వాలని కోరారు. బైండోవర్ చేసిన వ్యక్తులు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేరచరిత్ర ఉన్న వారిపై నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి, క్యూఆర్‌టీ టీం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు

తిమ్మాపూర్, నవంబర్20: ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేసేందుకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు సీడీపీవో సబిత తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో పీవో, ఏపీవోలకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని దివ్యాంగుల ప్రత్యేక సౌకర్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో అరవింద, చైల్డ్‌హెల్ప్‌లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.